తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 19-5-2024 | పేజీల్-12

## సన్న బియ్యం టెండర్లలో కుంభకోణం

### అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు
### బిఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపణలు

వరంగల్,మే18: బియ్యం టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ టెండర్లలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.అధికార కాంగ్రెస్ నేతలు చేతి వాటంతో టెండర్లు నిర్వహిస్తున్నారని విమర్శించారు. శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సుదర్శన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వాటా పేరుతో మిల్లర్లను దోపిడీ చేస్తున్నారని.. ఇందులో మంత్రి

మిగతా 2లో..

## కేయూ వీసీ రమేశ్‌పై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్,మే18: కాకతీయ యూనివర్సిటీ వీసీ తాటికొండ రమేశ్‌పై విజిలెన్స్ విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. వర్సిటీలోని భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోకుండా కబ్జాదారులకు సహకరిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు నిధుల దుర్వినియోగం, పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియ, పార్ట్‌టైం లెక్చరర్ల నియామకంలోనూ అక్రమాలు జరిగినట్టు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. ఇప్పటికే అక్రమాలపై ఉద్యోగ, విద్యార్థి సంఘాలు తెలంగాణ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. గతంలో విద్యార్థి సంఘాల వీసీ ఛాంబర్‌లో నిరసనలకు దిగారు. పీహెచ్‌డీ సీట్ల కేటాయింపులో అక్రమాలు జరిగట్లు వీసీపై ఆరోపణలు వచ్చాయి. వీసీపై ఫిర్యాదుల వర్షం వెల్లువెత్తడంతో తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటశం విచారణకు ఆదేశించారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత

### కల్లాల్లో తడిసి ముద్దయిన ధాన్యం
### అన్నదాతల ఆందోళనపై కానరాని చర్యలు
### మంత్రి ఉత్తమ్ తీరుపై విమర్శల వెల్లువ

హైదరాబాద్,మే18: అకాల వర్షాల కారణంగా తెలంగాణలో రైతులు తీవ్రంగా నష్టపోయారు,. కల్లాల్లోనే రోజుల తరబడి ధాన్యం. పడివుండడంతో వర్షాలకు తడిసి ముద్దయ్యింది. ధాన్యం సేకరణలో ప్రబుత్వం విఫలమ్యిందని అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ..తాజాగా పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ రాజీనామా డిమాండ్ తెరపైకి వచ్చింది. రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. ధాన్యం కొనుగోళ్లో మంత్రిఒ ఉత్తమ్ నిర్లక్ష్యం కారణంగానే రైతులు నష్టపోయారని బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర రెడ్డి చేసిన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీయకపోగా... అధికారులను ప్రశ్నించి, పరుగు పెట్టించాల్సిన మంత్రి పట్టించరుకోవడం

మిగతా 2లో..



# మేడిగడ్డ రిపేర్లలో ఆలస్యంగా నిర్ణయం

## వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ సమయం వృధా



హైదరాబాద్,మే18: ఎన్నికలతో పాటు, కొంత ఉదాసీనత కారణంగా మేడిగడ్డ వద్ద రోణ చర్యలకు ఆలస్యంగా అయినా నిర్ణయం తీసుకున్నారు. ఈయేడు త్వరగా రుతుపవనాలు వస్తాయని అంటున్నారు. మరో పక్షం రోజులే ఇందుకు గడువు ఉంది. వర్షాలకు ముందే మరమ్మత్తులు చేస్తేనే నీటిని ఎత్తి పోయడానికి అవకాశం ఉంటుంది. ఈ పదిహేను రోజుల్లో ఇది పూర్తవుతుందా అన్నదే అనుమానం. వర్షాకాలంలో మేడిగడ్డ బరాజ్ వద్ద చేపట్టాల్సిన రక్షణచర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నిపుణుల కమిటీ చేసిన మధ్యంతర సిఫారసులకు సంబంధించిన పనులను ఎల్అండ్‌టీ సంస్థ ప్రారంభించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు చేపట్టాల్సిన సత్వర పనులపై ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా ఈఎన్సీ జనరల్, ఈఎన్సీ (ఓఅండ్ఎం), సీఈ (సీడీవో), రామగుండం సీఈతో కమిటీని

మిగతా 2లో..

## నగరంలో మరో రియల్టర్ మోసం

### ప్రీలాంచ్ పేరుతో 60 కోట్లు దండుకున్న బిల్డర్
### ప్రజల ఫిర్యాదుతో పలువురి అరెస్ట్

హైదరాబాద్,మే18: మరో రియల్ మోసం బయటకు వచ్చింది. ఇప్పటికే రియల్‌ర్ల మోసాల కారణంగా చిక్కులు వస్తున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో మరో ప్రీ- లాంచ్ ఆఫర్ మోసం బయటపడింది.

భారతీ లేక్‌వ్యూ పేరుతో తక్కువ ధరకే ప్లాట్స్ అంటూ నమ్మించి కోట్లు దండుకున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కొంపల్లిలో భారతీ లేక్‌వ్యూ ప్రీ-లాంచ్ పేరుతో భారతీ బిల్డర్స్ చైర్మన్ దూపాటి నాగరాజు ఆఫర్ ప్రకటించారు. అతి తక్కువ ధరకు ప్లాట్స్ అంటూ 350 మంది నుంచి భారీగా వసూళ్లు చేశాడు. దాదాపు రూ. 60 కోట్ల వరకు జనం నుంచి వసూళ్లు చేశాడు నాగరాజు. అయితే డబ్బులు వసూలు చేసి నిర్మాణం చేపట్టలేదు . దీంతో భారతీ బిల్డర్స్‌పై సైబరాబాద్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సైబరాబాద్ ఎకనమిక్స్ అఫెన్స్ వింగ్ పోలీసులు నాగరాజుతో పాటు భారతీ బిల్డర్ ఎండీ శివరామకృష్ణ, సీఈఓ నరసింహారావులను అరెస్ట్ చేశారు.

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

మేయిన్ పేజీ తరువాయి..

మరికొన్ని చోట్లా భారీ వర్షం కురిసినట్లు సమాచారం అందుతోంది. వర్షం భారీగా పడడంతో పలువురు రైతులు పంటనష్టపోయినట్లు తెలుస్తోంది. అయితే, రాష్ట్రంలో వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ సూచించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ కు దగ్గరగా ఉన్న వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి తోపాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. మరికొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి వర్షాలు కురుస్తాయని, నాలుగు ఐదు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొన్న విషయం విధితమే. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది, అది మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశముందని, ఈ నేపథ్యంలోనే ఈనెల 23 వరకు తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఏపీలోని పలు జిల్లాల్లో, అదేవిదంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. పిడుగులు పడే అవకాశముందని కూడా పేర్కొన్నది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సంబంధిత అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. శుక్రవారం కూడా హైదరాబాద్ తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. ఈ క్రమంలో పిడుగుపాటుకు గురై రాష్ట్రంలో పలువురు వ్యక్తులు మృతిచెందిన విషయం తెలిసిందే. మరోవైపు రానున్న 5 రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాఅలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తోన్న సంగతి తెలిసిందే. మే 23వ తేదీ వరకు కూడా తెలంగాణ, ఏపీలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించింది.

సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులోని ఉత్తర ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించ నున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. ÷ాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్‌గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:- గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు:- నాగర్ కర్నూలు, జయశంకర్, సిద్దిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్, భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమీటర్ల వర్షపాతం పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు నమోదు అవ్వగా... కనిష్ట ఉష్ణగ్రత మెదక్‌లో 21.3 డిగ్రీలు రిజిస్టర్ అయింది. ఇదే వాతావరణం మరో రెండు మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

## ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత

మొదటిపేజీ తరువాయి..

లేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. ÷ాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నేతృత్వంలోనే ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతున్నది. కొనుగోళ్లు మందకొడిగా సాగకుండా ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేయాల్సిన ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పత్తా లేకుండా పోయారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. వాటన్నింటిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పరిష్కార మార్గాలను సూచిస్తూ, అధికారులను ముందుకు నడిపిస్తూ, కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా చూడాల్సిన మంత్రి ఇప్పటివరకు ఒక్క సమీక్ష పెట్టిన దాఖలా లేకపోవడం గమనార్హం. సివిల్ సప్ల య్ కార్పొరేషన్ అప్పులపై గతంలో హడా వుడిగా సమీక్షలు పెట్టిన మంత్రి కొనుగోళ్లు ప్రారంభమై 45 రోజులు గడుస్తున్నా ఒక్కసారి కూడా ఆ దిశగా చూసింది లేదు. వ్యవసాయశాఖ మంత్రి సమీక్షలు నిర్వహిస్తున్నా, సీఎం సైతం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో చర్చిస్తున్నా కూడా పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ మాత్రం ధాన్యం కొనుగోళ్ల ఊసెత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో మంత్రి ఉన్నారా? లేరా? అన్న సందేహాలు వెలువడుతున్నాయి. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉదాసీనత ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం తడిసి పోయింది. కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసి రైతుల కళ్లల్లో ఏమీ చేయలేని ధైన్యం కనిపిస్తున్నది. బోనస్ సంగతేమో కానీ ఉన్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వం సకాలంలో కొనడంలేదని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్వరమే మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు ధాన్యం కొనుగోలు, రవాణా ఇలా అడుగడుగునా ప్రభుత్వ నిర్ల క్ష్యం స్పష్టంగా కనబడుతున్నది. ధాన్యం కొ నుగోళ్ల ప్రక్రియ రోజుల తరబడి కొనసాగుతుండటంతో రైతన్నలు కల్లాల వద్దే పడిగాపులు కాస్తున్నారు. అనేక చోట్ల వర్షాలతో కల్లాల్లోని ధాన్యం తడిసిముద్దయితున్నది. ధాన్యాన్ని ఆరబెట్టడం, మళ్లీ తడిసిపోవడంతో రైతన్నలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో ఈ యాసంగిలో దాదాపు 75.40 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ధాన్యం సేకరణ కోసం ఆర్భాటంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 7,151 కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసింది. నెలన్నర గడుస్తున్నప్పటికీ కేంద్రాల్లో 2,241 చోట్ల ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియనే ప్రారంభం కాలేదని తెలుస్తున్నది. ఇప్పటివరకు 27 లక్షల టన్నులు మా త్రమే.. అంటే దాదాపు సగానికి తక్కువనే కొనుగోలు చేశారని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి.

## సన్న బియ్యం టెండర్లలో కుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

ఉత్తం కుమార్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వ హాస్టళ్లకు సన్న బియ్యం టెండర్లలో కుంభకోణం జరిగిందని చెప్పారు. ఈ ప్రభుత్వం రైస్ మిల్లర్లను వేధిస్తోందన్ని ÷ర్ అయ్యారు. ఢిల్లీకి, ముఖ్యమంత్రి పేషీకి మూటలు పంపించేందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బహిరంగ మార్కెట్లో సన్న బియ్యం కిలో ధర 42రూపాయలు ఉందని.. కానీ 57రూపాయలు టెండర్ కోట్ చేయడంలో మతలబు ఏంటి? అని ప్రశ్నించారు. పది పైసల తేడాతో నాలుగు ప్రైవేట్ కంపెనీలు టెండర్లు దక్కించుకున్నాయని ఆరోపణలు చేశారు. ఇందులో వెయ్యికోట్ల కుంభకోణం జరిగిందని.. ఈ విషయంపై అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయకుండా మీనామేషాలు లెక్కిస్తోందని ధ్వజమెత్తారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వం సంరక్షణ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తోందని పెద్ది సుదర్శన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



## మేడిగడ్డ రిపేర్లలో ఆలస్యంగా నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటయిన జ్యుడీషియరీ కమిషన్‌కు ఇప్పటివరకు 3 ఫిర్యాదులు మాత్రమే అందాయి. ప్రాజెక్టుపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు కమిషన్ ప్రత్యేకంగా బాక్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 31 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఫిర్యాదులు చేసేవారెవరైనా సరే సాక్ష్యాలతో అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. దీంతో ఫిర్యాదులు ఎక్కువగా రాలేదని తెలిసింది. కాగా కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ జూన్ 6న రాష్ట్రానికి రానున్నారని సమాచారం.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా ఆదేశాలు జారీ చేశారు. పనుల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక సవాళ్లపై ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీని వేయగా నివేదికను సైతం సమర్పించింది. ఈ నేపథ్యంలో మరోసారి ఎస్ఎల్‌బీసీ పనుల ప్రారంభంపై ఇరిగేషన్ సెక్రటరీ శుక్రవారం నిర్మాణ ఏజెన్సీలు, ఇంజినీర్ అధికారులతో చర్చించారు.బరాజ్‌లోని బ్లాక్-7లో 8 గేట్లను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వరద ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలని, అందుకు గేట్లను పూర్తిగా తెరచి ఉంచాలని, ఆటంకంగా మారిన ఇసుకమేటలు, రాళ్లను తొలగించాలని ఎన్‌డీఎస్‌ఏ కమిటీ సూచించించింది. అందుకు సంబంధించిన లేకుండానే ఎత్తే అవకాశముందని ఎల్‌అండ్‌టీ అధికారులు వెల్లడిస్తున్నారు. పగుళ్లు ఏర్పడిన 20వ పిల్లర్, దానిపక్కన ఉన్న పిల్లర్ గేట్లను ఎత్తడంలోనే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని



పనులను చేట్టాలని బరాజ్ నిర్మాణ ఏజెన్సీకి ఇరిగేషన్‌శాఖ ఇటీవలనే ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ మొత్తం 8 గేట్లలో ఇప్పటికే ఒక గేటును ఎత్తి పెట్టింది. మరో 2 మినహా మిగతా గేట్లను సైతం సాంకేతిక ఇబ్బందులు అభిప్రాయపడుతున్నది. బరాజ్‌కు దిగువన, ఎగువన పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగిస్తున్నది. రాఫ్ట్ కింద ఉన్న రంధ్రాలను ఇసుక, సిమెంట్‌తో గ్రౌటింగ్ చేసేందుకు, షీట్ పైల్స్‌ను వేసేందుకు సైతం సంసిద్ధమైంది.

# భీర్లడిగితే బొంద పెట్టారు

- వైన్ షాప్ యాజమాన్య దాడిలో 8 మంది అరెస్ట్
- నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన సిఐ గాంధీ నాయక్
- పదిమందిలో ఎనిమిది మందిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలింపు




**మహబూబ్ నగర్ మే 18 ( ప్రజా జ్యోతి బ్యూరో )** బిర్ల కోనుగోలు వివాదంలో వైన్ షాప్ యాజమాన్యం విచక్షణ రహితంగా దాడి చేసి ఓ యువకుని మృతికి కారణమైన పది మందిలో 8 మంది నిందితులను రూరర్ సీఐ గాంధీ నాయక్ శని వారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బందిగోల్ల వెంకటేశ్వరమ్మ ఫిర్యాదు మే-రకు 302 సెక్షన్ కింద కేసు నమోదు చేసి వైన్ షాప్ యజమానులైన చింతల పల్లి రవి కుమార్ రెడ్డి, కోట్ల అరుణ్ కుమార్ రెడ్డి, కోట్ల కృష్ణారెడ్డి తో పాటు దాడిలో విరికి సహకరించిన రాకేష్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, పికిలి వెంకటేష్, చేన్నమ్మ, చంద్ర ప్రకాష్ గౌడ్ లను జ్యుడీషియల్ రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. గత నెల 25వ తారీఖున శ్రీకాంత్ అనే వ్యక్తి కౌంటర్లో ఉన్న రవికుమార్ రెడ్డికి మధ్య జరిగిన వివాదం కారణంగా రవికుమార్ రెడ్డి తన అనుచరులతో కలసి శ్రీకాంత్ అనే వ్యక్తిని విచక్షణ రహితంగా కర్రలతో దాడి చేసి తలను అతికిరాతకంగా గోడకేసి బాధటంతో తీవ్ర అనారోగ్యం పాలై ఈనెల 14వ తేదీన యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగిందని సీఐ తెలిపారు. విచారణ అనంతరం 8 మందిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలిస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా చాలామంది కేసు దర్యాప్తు విషయంలో తప్పుదారి పట్టిందని పోలీసు శాఖ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా రోల్ చేయడం కామెంట్లు చేయడం తమ దృష్టికి వచ్చిందని ఇలాంటి వ్యక్తులపై చట్టపరంగా తగిన చర్యలు చేపట్టడం జరిగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లకు చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ




**వికారాబాద్ ప్రతినిధి, మే18 (ప్రజా జ్యోతి):** గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జూన్ 9 న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించి శనివారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లు, జిల్లా ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, జిల్లా నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించే నేపథ్యంలో చేపట్టాల్సిన విధి విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ .. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు 5468 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా సామర్థ్యం 13 పరీక్ష కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. వికారాబాద్ లో 7, తాండూర్ లో 4, పరిగిలో 2 కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అన్ని వసతులతో సిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు. టిఎస్ పిఎస్సి చైర్మన్ సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదు-పాయాలతో నిరంతర విద్యుత్తు, టాయిలెట్స్ , త్రాగునీరు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పూర్తి బందోబస్తు నిర్వహిస్తాం - జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష సమయంలో పూర్తి పోలీసు బందోబస్తు మధ్య శాంతియుత వాతావరణంలో పరీక్ష నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కేంద్రాల వద్ద మహిళ కానిస్టేబుల్, హోంగార్డులను విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ కృష్ణ లు ఉన్నారు.

# వరి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు చూపెట్టాలి

- రైతులు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దు
- ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**తాండూర్ మే 18ప్రజా జ్యోతి :-** రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైతులకు భరోసా ఇచ్చారు. శనివారం రోజు తాండూరు మండలం చెంగోల్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులను కలిసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులు నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే రైతులకు ప్రభుత్వం ద్వారా గిట్టుబాటు ధరను చెల్లిస్తూనే రైతులు పండించిన ప్రతి గింజను (వరి ధాన్యాన్ని) కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఎలాంటి అపోహాలకు తావు ఇవ్వకూడదని ప్రభుత్వం రైతులకు ఎప్పటికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యాన్ని సేకరించాలని వరి కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ ఎల్లయ్యను ఆదేశించారు. సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లర్లకు చేరే విధంగా తరలించాలని సూచించారు . ధాన్యాన్ని లారీలలో ఎత్తేందుకు వీలుగా కూలీల సంఖ్యను పెంచుకోవాలని ఆయన సూచించారు. ధాన్యాన్ని సేకరించిన రైతుల వివరాలను ఆన్ లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టంలో ఎప్పటికప్పుడు (ఓపిఎంఎస్ ట్యాబ్) ద్వారా పొందుపరచాలని చెప్పారు . రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, ధాన్యం తడవకుండా టార్పాలిన్స్ ను అందుబాటులో ఉంచుకోవాలని పిపిసి ఇన్చార్జి కి సూచించారు. వర్షం పడే సూచనలను అనుసరించి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా రైతులకు సూచించాలని తెలిపారు. వరి ధాన్యంను శుభ్రపరచి, తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకొని వరి సేకరణ కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ తో పాటు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్, స్థానిక తాహసిల్దార్ తారసింగ్ డిసిఎంఎస్ మేనేజర్ ఎల్లయ్య లు వున్నారు.

### ఫతేనగర్ ఫిష్ మార్కెట్ సమీపంలో వర్షానికి

# రోడ్లన్నీ జలమయమయ్యాయని కార్పొరేటర్‌కు స్థానికుల ఫిర్యాదు

- సందర్శించి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడతాం
- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, మే 18 (ప్రజా జ్యోతి) :** ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఫిష్ మార్కెట్ సమీపంలో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమవుతున్నాయని దీనికి శాశ్వత పరిష్కారం చూపాల్సిందిగా అక్కడ ప్రజలు విన్నపం మేరకు ఆ ప్రాంతాన్ని స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటించారు. అనంతరం కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో బ్రిడ్జ్ పాతదై డౌన్ ఉండడం వల్ల నాల నీళ్లు వచ్చి ఇండ్లలోకి చేరేది గతంలో మేము వేసిన బ్రిడ్జి వల్ల వరద నీరు నాలా వరద నీరు లోపలికి రాకుండా ఆపగలిగాం అని అదేవిధంగా ఇక్కడ అతి త్వరలో రోడ్డు ఎత్తు కూడా పెంచి నీళ్లు నిలవకుండా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుక్కల రాజేశ్వర్, మురళి ముదిరాజ్, అశోక్ గౌడ్, సర్దార్ జితదితరులు పాల్గొన్నారు.

# మంచి ఫలితాలిస్తున్న మొబైల్ ట్రేసింగ్

- పోగుట్టుకున్న మొబైల్‌ను అప్పగించిన ఎస్సై కాశినాథ్

**తాండూర్ మే 18 ప్రజా జ్యోతి :-** పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకొచ్చిన మొబైల్ ట్రేసింగ్ విధానం మంచి ఫలితాలిస్తుందని తాండూర్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణం గాంధీ చౌక్ ప్రాంతానికి చెందిన సుతారు మహానంద అనే మహిళా తన మొబైల్ ఫోన్ వన్ ప్లస్ మోడల్ ను ఈనెల ఐదున పోగొట్టుకున్నారు. దీంతో అప్రమత్తమైన ఆ మహిళ పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన మొబైల్ ట్రేసింగ్ విధానం అందుబాటులో ఉండడంతో అట్టి విషయాన్నీ తెలియ పరుస్తూ తాండూర్ పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కాశీనాథ్ వివరించారు. సిఈఐఆర్ ద్వారా నిఘా పెట్టడంతో అట్టి ఫోన్ ను ట్రేస్ చేసి మొబైల్ ను పోగొట్టుకున్న ఆ మహిళకు అప్పగించామని చెప్పారు. దీంతో తన మొబైల్ ను స్వాధీనం చేసుకున్న మహిళ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




# ఘనంగా శ్రీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు




**కూకట్ పల్లి, మే 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆలయాల్లో శ్రీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి . జగద్గిరిగుట్టలోని శ్రీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో కమిటీ సభ్యులు అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగద్గిరిగుట్టలోని ఆర్యవైశ్య సంఘం లో గత వారం రోజులుగా కొనసాగుతున్న కన్యకా పరమేశ్వరి మాత ప్రత్యేక పూజలు శనివారం అమ్మవారి జయంతితో మ-ుగిసాయి. ఈ సందర్భంగా సంఘం సభ్యులు కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కలను చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ బస్ స్టాప్ లో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల నాగరాజు, గురు ప్రసాద్ ,సతీష్, నాగేష్, ప్రవీణ్, సాయి రాఘవేంద్ర, శ్రీనివాస్, నవీన్, సాయిబాబా, దారం వెంకటేష్ , రాము, కామరాజు, వేణు, సదాశివరావు, సురేష్ ,హరిప్రసాద్ ,అజిత్ కుమార్ , కొండూరు నవీన్ , జై కుమార్ గుప్తా, చంద్రశేఖర్ ,లక్ష్మణరావు, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్ మహోత్సవం పోస్టర్ రిలీజ్ చేసిన తెల్ల హరికృష్ణ, ఆకుల వీరస్వామి



కూకట్ పల్లి, మే 18 (ప్రజా జ్యోతి) : ఈనెల 25, 26 తేదీలలో జరగబోయే పెన్ మహోత్సవం పోస్టర్ రిలీజ్ ను శనివారం కూకట్ పల్లి లోని మున్నూరు కాపు సంఘంలో రాష్ట్ర కార్యదర్శి, బిసి సంక్షేమ సంఘం బిసి జర్నలిస్టు ఫోరం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, రాష్ట్ర గౌరవ సలహాదారులు ఆకుల వీర స్వామి ఆధ్వర్యంలో పెన్ మహోత్సవం పోస్టర్ రిలీజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్ మహోత్సవం కార్యవర్గ సభ్యులు మహేష్, రమేష్, నక్క రాంప్రసాద్, సీనియర్ పాత్రికేయులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువును తలపించేలా చింతలకుంట



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి నేడు సాయంత్రం కురిసిన భారీ వర్షానికి చింతలకుంట చెక్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యింది. బస్సు టైర్లు మునిగేంతవరకు వర్షపు నీరు చేరుకుంది. దీనికి పరిష్కార మార్గం లేదా? కొద్దిపాటి వర్షానికి జాతీయ రహదారిపై వర్షపు నీరు నడుము లోతు నీరు రావడంతో ప్రజలు ప్రాణాలు హరి చేతిలో పెట్టుకొని వెళ్లి పరిస్థితి ఏర్పడింది. వాహనదారులు, పాదాచారులు నానా ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరినారు లేనియెడల ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదు అని అక్కడ ప్రజానీకం తెలియజేశారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా మేము సైతం మీకోసం ఫౌండేషన్

కుత్బుల్లాపూర్ మే 18(ప్రజా జ్యోతి) సూరారం కాలనీకి చెందిన రాజేందర్ అనే వ్యక్తి కొన్ని నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మూడు సంవత్సరాలు మంచానికే పరిమితం అనే డాక్టర్లు చెప్పగా ఇన్ని రోజులు రాజేందర్ పనిచేస్తేనే ఇల్లు గడిచేది అతను మంచానికే పరిమితం అయ్యేసరికి కుటుంబంలో చాలా సమస్యలు ఏర్పడ్డాయి ఇల్లు గడవటం కూడా చాలా కష్టంగా ఉంది ఇంతలో రాజేందర్ కుటుంబం మేము సైతం మీకోసం ఫౌండేషన్ నీ సంప్రదించగా ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్ ఫౌండేషన్ సభ్యులు , లిల్లీ సింగ్, స్రవంతి ట్రాఫిక్ పోలీస్ఉ, హలిగే నర్సింగ్, కలిసి రాజేందర్ కుటుంబానికి మూడు నెలలకి సరిపడా ప్రతి ఒక్క సరుకులు మరియు కూరగాయలు ,పండ్లు అందజేశారు అలాగే తన మెడిసిన్ అయ్యే ఖర్చు కూడా కొంతవరకు మేము సైతం మీకోసం ఫౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన శివకుమార్ యాదవ్ భరిస్తాననీ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు దీంతో పలువురు కాలనీలో మేము సైతం ఫౌండేషన్ ని అభినందించడం జరిగింది.



# సీఎంకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లు పెంచాలి

– బిజెపి మండల ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణ గౌడ్




చేవెళ్ల మే 18(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 22 నుండి 42 శాతానికి పెంచాలని బిజెపి మండల ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్లను పెంచుతామని ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి అన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు ఎవరికి అన్యాయం జరగకుండా 42 శాతం రిజర్వేషన్ను అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను పొంది పరిచిన దాని ప్రకారం పంచాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై చిత్తశు ద్ధి ఉంటే అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో నిర్లక్ష్యం వహించినట్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిసిలంత ఏకమై మరో ఉద్యమానికి సిద్ధమన్నారు. ఈ సమావేశంలో బీజేవైఎం ఉపాధ్యక్షులు కృష్ణమోహన్ నాయకులు మాణిక్య రెడ్డి రిషి గౌడ్ మహేందర్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

– రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది



ఇబ్రహీంపట్నం మే 18 ప్రజా జ్యోతి మంచాల మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయ అధికారులు సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. సహకార బ్యాంక్ డైరెక్టర్ వేధిరే హనుమంత్ రెడ్డి, ఎంపిటిసి ఎద్మ నరేందర్ రెడ్డి ఇతరులు మాట్లాడుతూ వరి ధాన్యం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడంతోపాటు ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉ ఒదన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడంతోపాటు తడిసిన ధాన్యాన్ని కూడా అధికారులు దగ్గరుండి ధాన్యం కొనుగోలు చేయనున్నారని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కావాలని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడిచినా రైతులకు డబ్బులు ఇవ్వలేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 2 లక్షల రుణమాఫీ, రూ. 500ల బోనస్ ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉ ఒదన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు, ఎండి వాజిద్, మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏర్పుల సురేశ్, సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ శిల్పారామంలో ముగింపు సాంస్కృతిక కార్యక్రమాలు



శేరిలింగంపల్లి, మే18 (ప్రజాజ్యోతి): మాదాపూర్ శిల్పారామం లో ఉదయం సమ్మర్ ఆర్ట్ క్యాంపు ముగింపు ఉత్సవం ఎత్నిక్ హాల్ లో నిర్వహించారు. గత పదిహేను రోజుల నుండి శిల్పారామం ఆర్టిసన్స్ మధుబని పెయింటింగ్, మట్టి తో కుండలు చేయడం, పెన్సిల్ స్కెచ్ ,మండల పెయింటింగ్, లిప్పన్ ఆర్ట్ గవ్వలతో బొమ్మలు చేయడం, ట్రైబల్ పెయింటింగ్ వాటిలో పిల్లలకి పెద్దలకి శిక్షణ ఇవ్వడం జరిగింది. దాదాపుగా 92 మంది నేర్చుకోవడం జరిగింది. ఈరోజు వారందరికీ శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు ఐఏఎస్ విచ్చేసి వారు నేర్చుకొని తయారు చేసిన పెయింటింగ్స్ బొమ్మలను తిలకించి అందరికి ప్రశంస పత్రాలను ఇచ్చి ప్రోత్సహించారు. సాయంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కలర్స్ అఫ్ డాన్స్ కుమారి ఎన్ఎస్ ఎల్ ప్రవీణ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అంబ పరాకు,పూర్వరంగం, వినాయక కౌతం, ఝుమ్ ఝుమ్ తనన, తాండవ నృత్య కరి,నమశివాయతే,ఆనంద నర్తన గణపతిమ్, చేరి యశోదకు,అచ్యుతం కేశవం, హిందువుల తిల్లాన,బృందావన నిలయేహ్,రామ చంద్ర కృపాలు,మంగళం అంశాలను అక్షిత,అలివేణి,శివాలక్ష్మి,శాన్వి,అనన్య,కళ్యాణి, లావణ్య,ఆశ్రీత,శ్రీపాద,సహస్ర, మోక్షిత, జాహ్నవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల్ని రక్షించాలి

– ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రవీణ్

– ఆర్డీఓ అనంతరెడ్డికి వినతి అందజేత



యాచారం, మే 18 (ప్రజాజ్యోతి): కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల్ని రక్షించాలని కోరుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు గోడుకండ్ల ప్రవీణ్ శనివారం ఆర్డిఓ అనంతరెడ్డిని కలసి వినతి అందజేశారు. నల్లవెల్లిలో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 531,567లలో మొండి గౌరెల్లిలో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 68, 127లలో భూములను కొంతమంది అక్రమంగా కబ్జాలకు పాల్పడ్డారని కబ్జాకు గురైన భూముల వివరాలను సాక్షాధారంగా వినతి పత్రంలో పొందుపరచడం జరిగిందని ప్రవీణ్ అన్నారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల్లో పేదవారికి ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కేటాయించి భూకబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని వినతిలో విన్నవించారు.

## శంకర్పల్లిలో చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభించిన నేహా శెట్టి





**శంకర్పల్లి మే 18(ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి పట్టణంలో డిజె టిల్లు మూవీలోనీ హీరోయిన్గా నటించిన నేహా శెట్టి వచ్చి సందడి చేశారు. పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ను శనివారం ఆమె ప్రారంభించారు. నేహా శెట్టి రాకతో పట్టణ ప్రజలే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి ఆమె అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అభిమానులను ఉద్దేశించి మాట్లాడి డాన్స్ చేసి అలరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శంకర్పల్లి పట్టణ మరియు గ్రామీణ వాసులకు అన్ని రకాల దుస్తులు చందన బ్రదర్స్ షోరూమ్ లో అందుబాటులో ఉన్నాయని డ్రెస్ ల కోసం ఎవరు హైదరాబాద్ కి వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. చందన బ్రదర్స్ గ్రూప్ యాజమాన్యం మాట్లాడుతూ.. శంకర్పల్లి సమీపంలో గల్లా గ్రామాల సముదాయం మరియు పక్క మండల గ్రామాల నుండి శంకర్ పల్లి కి రాకపోకలు ఉన్నందున శంకర్పల్లి లో స్టోర్ ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా కుటుంబ సమేతంగా షాపింగ్ చేసే విధంగా ఉ ంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులతో పాటు నేహా శెట్టి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పద్మావతి లక్ష్మీ వెంకటేశ్వర స్వాముల కళ్యాణం





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 18 (ప్రజా జ్యోతి):** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారు శ్రీ పద్మావతి అమ్మవారిని వివాహమాడిన రోజు వైశాఖ శుద్ధ దశమిని పురస్కరించుకొని శనివారం సాయంత్రం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బ్రాహ్మణ వాడలో వెలసిన అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు వేద పండితులచే శ్రీ పద్మావతి లక్ష్మీ వెంకటేశ్వర స్వాముల వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలతో పాటు అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శ్రీ శ్రీనివాసుడు ఆకాశరాజు కుమార్తె పద్మావతి అమ్మవారిని వివాహమాడిన ఆనాటి ముహూర్తానికి గుర్తుగా సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఆలయ ప్రాంగణంలో వేద పండితులు శ్రీ పద్మావతి లక్ష్మీ వెంకటేశ్వర స్వాములకు ప్రత్యేక అలంకరణ చేసి కల్యాణ మహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణులు బ్రాహ్మణ మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్బిఐ సైబర్ సెక్యూరిటీ అవేర్నెస్ డ్రైవ్ వాహనం ప్రారంభం

### - జనరల్ మేనేజర్ మంజు శర్మ







**హైదరాబాద్ మే 18, (ప్రజా జ్యోతి)** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ శనివారం హైదరాబాద్లోని కోటిలో స్థాని క ప్రధాన కార్యాలయ భవనం నుండి ప్రచార వాహనాన్ని ఫ్లాగ్ చేయడం ద్వారా సైబర్ సెక్యూరి టీ అవేర్నెస్ డ్రైవ్ను ప్రారంభించింది. ఈ వాహనాన్ని మంజు శర్మ, జనరల్ మేనేజర్1, దేబాశి ష్ మిత్ర జనరల్ మేనేజర్.. 2, ఎకె సారథి (జనరల్ మేనేజర్ ) ఫ్లాగ్ ఆఫ్ చేశారు. పెద్ద సంఖ్య లో సైబర్ నేరాలు నమోదవుతు న్నాయని, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930, సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in సోషల్ మీడియా హ్యాండిల్స్ ఆఫ్ 1-4%జ% (ఇండియన్ సైబర్) వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రచార వాహనం లక్ష్యం. క్రైమ్ - కోఆర్డినేషన్ సెంటర్) అంటే ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్ ట్రా గ్రామ్, ఎక్స్ , యు ట్యూబ్, టెలిగ్రాం, లింకడిన్, కూ, షేర్ చాట్, పబ్లిక్లో సైబర్దోస్ట్. ఈ వాహనం సైబర్ సెక్యూరిటీ, హెల్ప్లైన్ 1930 వినియోగంపై అవగాహన కల్పిస్తూ నగరం చుట్టూ తిరుగుతుంది. ఈ సంద ర్భంగా శ్రీమతి మాట్లాడుతూ మంజు శర్మ, జనరల్ మేనేజర్ ఆర్థిక ఇబ్బందులను నివారిం చేందుకు అవగాహన కల్పించా ల్సిన అవసరాన్ని నొక్కి చెప్పా రు. సైబర్ మోసాలు, సైబర్ క్రైమ్, అనేకమందిని ప్రభావి తం చేస్తూ, పెరుగుతున్న ము ప్పును కలిగిస్తుంది. వ్యక్తులు సంస్థలు మనం ఎక్కువగా టెక్నాలజీపై ఆధారపడుతు న్నాం,మన జీవితంలోని వివిధ కోణాలకు, సైబర్ బెదిరింపుల ప్రమాదం కూడా పెరుగుతుంది. అని ఆమె అన్నారు. సైబర్ సె క్యూరిటీ అవగాహన వ్యక్తు ల కు అవగాహన కల్పిస్తుందని, డిజిటల్ ప్రపంచంలో సంభావ్య ప్రమాదాలు, బెదిరింపుల గురిం చి సంస్థలు,సైబర్ సెక్యూరిటీ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం డేటాను నిరోధించ డంలో సహాయపడుతుంది అని పేర్కొన్నారు. ఉల్లంఘన లు, గుర్తింపు దొంగతనం, ఇతర సైబర్ నేరాల గురించే కాదని, సున్నితమైన సమాచారాన్ని రక్షిస్తుందని, కానీ మన డిజిటల్ ను రక్షించేందుకు కూడా ఉప యోగపడుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలు, సైబర్ బెదిరింపులు, వ్యాపారాలకు అంతరాయం కలిగించవచ్చు, రాజీపడవచ్చు అని,జాతీయ భద్రత, ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుందని మంజు శర్మ కూడా పేర్కొన్నారు. డిజిటల్ టెక్నాలజీని ఉపయో గించే ప్రతి ఒక్కరూ అప్డేట్ చేసుకోవాలి అని అన్నారు. సైబర్ భద్రత ప్రాథమి కాలను అర్థం చేసుకోవాలి అని ముగిం పులో ఆమె ఇలా చెప్పారు. సైబర్ సెక్యూరిటీ అవగాహన అనేది మన డిజిటల్ జీవితాల్లో కీలకమైన అంశం అని,సమిష్టి కృషి అందరికీ సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని సృష్టిస్తుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజ ర్ ఎకె సారథి మాట్లాడుతూ, సైబర్ ముప్పులను గుర్తించి నివారించే జ్ఞానాన్ని అవగాహన కార్యక్రమాలు వ్యక్తులకు అంద జేస్తాయని అన్నారు. బలమైన పాస్వర్డ్లను సృష్టించడం, ఫిషింగ్ ప్రయత్నాలను గుర్తిం చడం,సాఫ్ట్వేర్ను అప్డేట్ చేయడం వంటి సురక్షితమైన ఆన్లైన్ అలవాట్లను వారు బో ధిస్తారని అన్నారు. ఈ అభ్యా సాలు సైబర్-దాడుల బారిన పడే ప్రమాదాన్ని గణనీయంగా త గ్గించగలవని, సైబర్ బెదిరిం పుల నుండి మనల్ని, మన క మ్యూనిటీలను రక్షించుకోవడా నికి, సురక్షితమైన, మరింత సురక్షితమైన డిజిటల్ ప్రపం చానికి దోహద పడటానికి అధి కారం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జితేంద్ర కుమార్ శర్మ (డిజిఎం - సిడిఓ), మాలతీ నంబియార్ (డిజిఎం %-%సిఎం, సిఎస్), సునీల్ కుమార్ గోయె ల్ (డిజిఎం- ఫిన్ %ఁ% ఆప్స్) ఇత ర డిజిఎంలు, కస్టమర్ లు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చన




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా శనివారం నాడు స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.. పేద బ్రాహ్మణులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పీఠం ఎదుట కుంకుమార్చనలను నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు రాగం అర్చన మాట్లాడుతూ అహింస మార్గమే మానవాళికి శ్రేయస్కరమని ప్రాణం కన్నా మానవే మిన్న అని ఆత్మార్పణ చేసి చరిత్రలో త్యాగశీలిగా ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకా పరమేశ్వరి అన్నారు.. ఆర్య వైశ్యులు శ్రీ వాసవి మాత జన్మస్థలం పెనుగొండ వాసవి మాత ఆర్యవైశ్యుల కాశిగా భావిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా తిరు కళ్యాణం



**శివ్వంపేట ప్రజాజ్యోతిబీ** రెండవ రోజు వైభవంగా స్వామి తిరు కళ్యాణం మహోత్సవం,శివంపేట మండలం దొంతి గ్రామంలో శ్రీ వేణు గోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మ-ంస్తాబైన దేవాలయ ప్రాంగణం,స్వామి వారి కళ్యాణ మంటపం,అనంతరం భక్తజనం మధ్యలో కనుల విందుగా శ్రీ వేణుగోపాల స్వామి తిరు కళ్యాణ జరిగింది,కళ్యాణం అనంతరం దేవాలయ ధర్మకర్తలచే అన్నదాన వితరణ కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమంలో స్వామి వారి స్వామివారి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,



# గల్లంతు అయిన వ్యక్తి చెరువులో శవమై తేలాడు

## – అనుమానంలో కుటుంబ సభ్యులు




**శివ్వంపేట ప్రజాజ్యోతి:**చెరువులో గల్లంతయిన వ్యక్తి శవమై తేలిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది,బొజ్య పంచాయతి హరిదాస్ తాండకు చెందిన భానోత్ శంకర్ గురువారం స్నేహితులతో కలిసి తాండూర్ నుంచి వెళ్లారు,శుక్రవారం ఉదయం వరకు ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు,శంకర్ వెంట వెళ్లిన స్నేహితుడిపై అనుమానంతో పోలీసులు ఆశ్రయించారు,ఆచూకీ కోసం వెతుకుతున్న క్రమంలో గంగయ్యపల్లి గ్రామం శివారులో ఉన్న ఉర్గం చెరువు కట్ట పైన శంకర్ దుస్తులు కనిపించాయి,వెంటనే సభ్యులతో కలిసి పోలీసులు నర్సాపూర్ అగ్నిమాపక సిబ్బంది తో చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ దొరకలేదు,శనివారం నాడు అదే చెరువులో శివమై తేలాడు, ఎస్సై మహిపాల్ రెడ్డిని పై విషయంపై వివరణ కోరగా,,,,, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న అన్నారు,

# చాకలి మెట్లలో ప్రత్యేక పూజలు

## – ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ



**శివ్వంపేట ప్రజాజ్యోతిబీ**అభయ అరణ్యంలో స్వయంభుగా కొలువుదీరిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ ఫౌండర్,చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులో గల శ్రీ సహకార ఆంజనేయస్వామి దేవాలయానికి భక్తుల తాకిడి,శనివారం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి హైదరాబాద్ జంట నగరాల నుండి భక్తులు పెద్ద సంఖ్య రావడంతో పరిసరాలు స్వామి వారి భక్తులతో నిండాయి,ఈ కార్యక్రమంలో దేవదత్త శర్మ,ప్రభు శర్మ,సిబ్బంది శ్రీనివాస్,రామకృష్ణ,స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్

# చైర్మన్‌గా డాక్టర్ పట్లోళ్ల ఆదిత్య రెడ్డి నియామకం



**అల్లాదుర్గం మే 18 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి శివసేన రెడ్డి శనివారం నాడు హైదరాబాదులో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నరసింహారెడ్డి మనుమడైన పటాన్ చేరు కు చెందిన డాక్టర్ ఆదిత్య రెడ్డి ప్రోటోకాల్ చైర్మన్ గా నియమించారని పత్రికా ముఖంగా శనివారం నాడు తెలిపారు హైదరాబాదు లో ప్రముఖ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ప్రముఖ డాక్టర్ శ్రీ ఆదిత్యా రెడ్డి వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను పెట్టినందున కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజల దగ్గరికి తీసుకుపోవడానికి మరింత తన వంతు కృషి చేస్తానని తెలిపారు నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిజ రాష్ట ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మల జయప్రకాష్ రెడ్డి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోలుకూరి నర్సింహా రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ కే ఆతిక్ పి ధీరజ్ రెడ్డి శ్రవ%శీ%త్ రెడ్డి ముజాహేద్ తదితరులు ఉన్నారులి ముఖ్యమంత్రి శాలువాతో ఘనంగా సన్మానించిన కోలుకురి నర్సింహా రెడ్డి అధ్యక్షులు సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ

# చిల్వర్‌లో ఘనంగా ఉర్సు ఉత్సవాలు




**అల్లాదుర్గం మే 18 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలంలోని చిల్వర్ గ్రామ శివారులో వెలసిన రోషన్ రామ్ దాసు దర్గా ఉర్సు ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రోషన్ రామ్ దాస్ ఆరాధించే భక్తులు భక్తిశ్రద్ధలతో గంధం తో ఊరేగింపుగా దర్గాకు చేరుకొని గంధం సమర్పించారు. ఈ వేడుకల్లో రాయిపల్లి అప్పగారు సూఫీ షా అక్రం ఆలీ ,హరీష్ గౌడ్,మరియు చిల్వేర్ గ్రామ మాజీ సర్పంచులు రాజా గౌడ్, అంజా గౌడ్, మాజీ ఉప సర్పంచు నారాయణ రెడ్డి,చంద్ర గౌడ్, అశోక్ గౌడ్ వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీబీ పాటిల్‌కు శ్రీశైలం ప్రసాదం అందజేత :అరుణ్ రాజ్ శేరికర్

**సిర్గాపూర్ మే 19(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజాలంపాడ్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు అరుణ్ రాజ్ శేరికర్ శనివారం రోజు జహీరాబాద్ మాజీ ఎంపీ(ఎంపీ అభ్యర్థి) బీబీ పాటిల్ ని కలిసి శాలువాతో సత్కారించి శ్రీశైలం ప్రసాదాన్ని అందించి ముందుస్తుగా బీబీ పాటిల్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# వైశ్యుల ఆరాధ్యం దైవం వాసవి మాతా

## – ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

## – అంగరంగ వైభవంగా జయంతి వేడుకలు



**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి బీ** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు మెదక్ జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య మహా సభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక జికే ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవలో పాల్గొన్నారు. ముందుగా మాత జయంతి సందర్భంగా మహిళలు ఉదయం కోదండ రామాలయం నుండి కలశాలతో, 108 గురిగింజలతో, 11 కిలోల పుచ్చపలుకులతో, చీరె, సారెలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి అభిషేకము,నామార్చన, మరియు ఒడిబియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవికి పలు ఆలయాలున్నాయి. వీటిలో ప్రసిద్ధి చెందిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లాలో పెనుగొండ అనే పట్టణంలో ఉంది. ఈ ఆలయంలో ఏడు అంతస్తులతో ఉన్న గాలి గోపురం వివిధ వర్ణాలతో, చక్కటి శిల్ప కళతో అలరారుతూ ఉంటుందన్నారు.ఇది వైశ్యులకు పవిత్ర క్షేత్రం. పెనుగొండ క్షేత్రాన్ని వైశ్యుల కాశీగా భావిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ,నాగరాజు,రాగి అశోక్,లక్ష్మీ పతి, శివరామా కృష్ణ,శ్యామ్ రావు, శంకర్, కొండ శ్రీనివాస్ తో ఆర్య వైశ్య మహిళ సోదరిమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# వర్షాలతో వ్యవసాయ మార్కెట్ బురదమయం

## – మార్కెట్ పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే



**పరిగి, మే 18 : (ప్రజా జ్యోతి)** అకాల వర్షాలతో పరిగి వ్యవసాయ మార్కెట్ పలుచోట్ల వర్షపు నీళ్లతో నిండి బురదతో దుర్వాసన రావడంతో వ్యవసాదారులు, వ్యాపారస్తులతోపాటు ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలియడంతో శనివారం కూరగాయల మార్కెట్ ను ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. కూరగాయలు అమ్మే వ్యాపారస్తులను అలాగే కూరగాయలు కొనుగోలు దారులకు కలుగుతున్న సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే పరిగి మార్కెట్ ను అన్నీ విధాలా అభివృద్ధి పరుస్తానని అన్నారు. మార్కెట్ లో నిలిచిన నీటి గురించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, అలాగే మార్కెట్ ను అభివృద్ధి పరుచుటకు వెంబడే ప్రతిపాదనలు తయ్యారు చేసి ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

## – జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ ప్రతినిధి మే 18(ప్రజా జ్యోతి):** రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారం జిల్లాలోని పెద్దేముల్ మండలం మంబాపూర్ , తాండూరు మండలం చెనుగోల్, యాలాల మండలం బెన్నూర్, బొమ్మరాస్ పేట్ మండలం తుంకిమెట్ల లోని వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ.. రైతులు పండించిన గిట్టుబాటు ధరను చెల్లిస్తూ వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకూడదని ఆయన భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యాన్ని సేకరించాలని వరి కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్ లను ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లర్లకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని లారీలలో ఎత్తేందుకు వీలుగా కూలీల సంఖ్యను పెంచుకోవాలని ఆయన సూచించారు. ధాన్యాన్ని సేకరించిన రైతుల వివరాలను ఆన్ లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టంలో (ఓపిఎంఎస్ ట్యాబ్) పొందుపరచాలని తెలిపారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, ధాన్యం తడవకుండా టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని పిపిసి ఇన్చార్జ్ లకు ఆయన సూచించారు. వర్షం పడే సూచనలను అనుసరించి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా రైతులకు సూచించాలని తెలిపారు. వరి ధాన్యంను శుభ్రపరచి , తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకొని వరి సేకరణ కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు సూచించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, డిసిఎంఎస్ మేనేజర్ ఎల్లయ్య లు వున్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర గోడపత్రిక ఆవిష్కరణ



**హుస్నాబాద్, మే 18 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నందు 2024 జాతర సందర్భంగా శనివారం గోడపత్రిక, జాతర ఆహ్వానం పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు, దేవాలయ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ గౌడ్, ధర్మకర్తలు పున్న సమ్మయ్య, పచిమట్ల స్వప్న జగదీశ్వర్, బత్తిని లక్ష్మయ్య గౌడ్, నమిలిగొండ రాజయ్య, పూదరి చంద్రమౌళి గౌడ్, గడిపె వీరయ్య, ఆలయ అర్చకులు తాటికొండ పరమేశ్వర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## – నీలం మధు ముదిరాజ్ లక్ష మెజార్టీతో గెలుపు ఖాయం

**దౌల్తాబాద్ /రాయపోల్** మే 18. (ప్రజా జ్యోతి):మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు లక్ష మెజార్టీతో గెలుపు ఖాయమని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, గొడుగుపల్లి మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి పార్టీలు చెప్పే మాయమాటలను నమ్మేస్థితిలో ప్రజలు లేరని, మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో మన ప్రభుత్వమే పనిచేస్తుందని, మెదక్ పార్లమెంటు సీటు రాహుల్ గాంధీకి బహుమతిగా ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకుల మాయ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, బీసీ సామాజిక వర్గానికి చెందిన నీలం మధు గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.



# వైభవంగా వాసవి జయంతి వేడుకలు








**కొడంగల్ మే 18 ప్రజా జ్యోతి న్యూస్ ::** కోడంగల్ నియోజకవర్గంలోని మండలాలలో ఆర్యవైశ్యుల కులదైవం అన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కొడంగల్ నియోజకవర్గ దౌల్తాద్ మండల కేంద్రంలో ఆర్యవైశు ్యలు అమ్మవారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని నగరేశ్వర స్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోడంగల్ పట్టణంలోని ఆర్యవైశ్యుల కులదైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని శనివారం నాగేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు , శనివారం వేకువజాముననే నగరేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు , అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించా రు, అంతకుముందు అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా రంగురంగుల పూలతో పల్లకిని అలంకరించి పల్లకిలో అమ్మవారిని ప్రతిష్టించి పల్లకి సేవ పురవీధుల గుండా నాగేశ్వర స్వామి దేవాలయం వరకు పల్లకి సేవ ఊరేగింపుగా నిర్వహించారు. పల్లకి సేవ పురవీధుల గుండా సాగుతుండగా అమ్మవారి నామస్మరణతో చిన్నపిల్లల నృత్యాలు, దాండియా, చెక్కభజన భక్తి గీతాలతో ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయంలో అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు, అమ్మవారి పల్లకి సేవ ఊరేగింపులో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు కటకం శివ కుమార్ గుప్తా, కొత్త ఎల్లయ్య, నందారం శ్రీనివాస్ గుప్తా , అన్నారం మురలీకృష్ణ గుప్తా నీల విశ్వనాథం గుప్తా , లు మాట్లాడుతూ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పూరి శేఖర్, నందారం , మైలారం నారాయణ గుప్తా, నందారం వెంకటరత్నం గుప్తా, గౌరీ శంకర్, కోట్రికే లక్ష్మీ నారాయణ గుప్త, మరియు ఆర్యవైశ్య మహిళా సంఘం, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు సౌకర్యం విషయంలో ఎలాంటి ఇబ్బందీ ఉండదు

## – రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, మే 18 (ప్రజా జ్యోతి):** మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం విషయంలో ఎలాంటి ఇబ్బందీ ఉండదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉచిత బస్సు సౌకర్యాలపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడాన్ని ప్రధాన మంత్రి స్థాయిలో జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. కొన్ని రాష్ట్రాలు అక్కడ ఉన్న పరిస్థితుల దృష్ట్యా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాయన్నారు. వాస్తవంగా ఆర్టీసి లో ప్రయాణానికి మెట్రో ప్రయాణానికి సంబంధం లేదన్నారు. మెట్రో సెక్టార్ వేరు అని ఇప్పటికీ కూడా మెట్రో లో బోగి లు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ప్రధానమంత్రి రాజకీయ లబ్ధికి సంబంధించిన ఆలోచన చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇంకా రూట్లు పెంచి కొత్త బస్సులు పెంచి పథకాన్ని మరింత ముందుకు తీసుకుపోతాం అన్నారు. ఇంకా మరిన్ని సౌకర్యాలు కల్పించడంలో మా ప్రయత్నాలు మరింత కొనసాగుతాయన్నారు. ఉచితంగా బస్సు సౌకర్యం ఇచ్చినంత మాత్రాన ఎదో నష్టం జరుగుతున్నట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఇలా చిన్న చిన్న అంశాలపై మాట్లాడి ప్రధానమంత్రి స్థాయి దిగజార్చద్దన్నారు.

### అధికారిక వ్యవహారాలు టీఎస్

## బదులు టిజీగా మార్చాలని ప్రభుత్వ ఉత్తర్వులు

– జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, మే 18(ప్రజా జ్యోతి):** తెలంగాణ సంక్షిప్త పదాన్ని టిఎస్ బదులుగా టిజి గా మార్చాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిఓలు,నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్ లలో టిజి గా ఉండాలని, ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఆటనామస్ విభాగాలన్నీ దీనిని పాటించాలని ఆదేశించారు. తెలంగాణ ఇప్పటివరకు వాహనాల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే పరిమితమైన టీజీ నిబంధన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాల కు వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, తక్షణమే ఇది అమల్లోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాల మేరకు ఇకపైన 'టీఎస్' అబ్రివేషన్ స్థానంలో అధికారికంగా 'టీజీ' అని మార్చుకునేలా మే 30 వ తేదీన డెడ్ లైన్‌గా ఉందని , రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికి ఇది వర్తిస్తుందన్నారు. వెబ్‌సైట్ల తో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, రిపోర్టుల్లో ఇకపైన 'టీజీ' పదాన్నే (అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 'టీజీ' అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలూ అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్టెమెంట్ల కార్యదర్శులు, హెచ్‌ఓడీలు పర్యవేక్షించాలని సీఎస్ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు. 'టీజీ' అనే అబ్రివేషన్‌ను ఇకపైన అధికారికంగా వినియోగించాలని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి కలిగిన (అటానమస్) సంస్థలు ఈ మార్పును కార్యాచరణలో పెట్టాలని అధికారులు వాడే లెటర్ హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్ లు, నేమ్ బోర్డులు, వెబ్‌సైట్‌లు, ఇతర అన్ని రకాల వినియోగంలో ఈ మార్పును చేపట్టాలని స్పష్టం చేశారన్నారు. దీంతో ఇప్పటివరకూ టీఎస్పీఎస్సీ (తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్), టీఎస్ఆర్టీసీ (తెలంగాణ స్టేట్ ఆర్‌టీసీ) తదితర పేర్లతో కొనసాగుతున్న సంస్థలు ఇకపైన టీజీపీఎస్సీ, టీజీఆర్టీసీ అని మార్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ వివిధ శాఖలు, విభాగాల మధ్య జరిగే అంతర్గత కరస్పాండెన్స్ (ప్రత్యుత్తరాలు)తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారంలోనూ 'టీజీ' అనే అబ్రివేషన్‌నే వినియోగించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు, విభాగాలు ఈ మార్పులు చేపట్టిన అంశంపై ఆయా శాఖల కార్యదర్శులు ఈ నెల 30 వ తేదీ లోగా సాధారణ పరిపాలన శాఖ జాయింట్ సెక్రటరీ (కోఆర్డినేషన్)కు రాతపూర్వకంగా (యాక్షన్ టేకెన్ రిపోర్టు) తెలియజేయాలని సీఎస్ తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారని, ఈ సందర్భంగా అన్ని కార్యాలయాల్లో టిఎస్ కు బదులు టిజి గా మార్చి 26వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని శాఖల అధికారులను ఆదేశించారు.

## సబ్ జైలును సందర్శించిన జిల్లా జడ్జి శ్రీనివాస్ రెడ్డి





**పరిగి, మే 18 : (ప్రజా జ్యోతి)** పరిగి సబ్ జైలును శనివారం వికారాబాద్ జిల్లా జడ్జి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి ఖైదీల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జైల్లో ఖైదీల రోజువారీ దినచర్యతో పాటు వసతుల గురించి జైలు సూపరింటెండెంట్ రాజకుమార్ జిల్లా జడ్జి కి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ క్షనికావేశంలో చేసిన తప్పుల వలన మీరే కాకుండా మీ కుటుంబ సభ్యులు కుడా క్షోభ పడతారని మొదటిసారి చేసిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. జైలు నుండి విడుదల అయిన తర్వాత రెండవసారి జైలుకు రాకుండా సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని కుటుంబం పైన భాద్యతతో వ్యవరించాలన్నారు. ఆర్థిక స్థోమత లేని పేద ఖైదీలకు జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా డిఫెన్స్ లాయర్ ను ఇవ్వడం అలాగే బెయిల్ మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. లాయర్ ను పెట్టుకునే ఆర్థిక స్థోమత లేని ఖైదీలు జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ లాయర్ రాము, వెంకటేష్ జైలు సిబ్బంది విశ్వనాథరావు, పరమయ్య, శ్రీను పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

– పూజలు నిర్వహిస్తున్న దృశ్యం





**దౌల్తాబాద్ /రాయపోల్ మే 18 (ప్రజా జ్యోతి):**వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు శనివారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు దౌల్తాబాద్ పట్టణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సాముహిక కుంకుమ పూజ,అభిషేకం, అర్చనలు జరిపారు. వాసవి మాతను స్మరిస్తూ మహిళలు భజన నిర్వహించారు. ప్రతి ఏడాది వాసవి మాత జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగము ప్రధాన కార్యదర్శి పబ్బ మాధవి,మండల అధ్యక్షుడు పబ్బ అశోక్, పట్టణ అధ్యక్షుడు గంప రవి, మాషెట్టి నరేష్, అరుణ, నవ్య, ఐత వీరేశం, సముద్రాల పెద్ద శ్రీశైలం, ఆంజనేయులు, విజయ, రేణుక, విశ్వనాథం, మానస, జిల్లా శీను, శ్రీరామ్ శీను తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

– అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్

– నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు

– పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్




**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే - 18:** జిల్లాలో యాసంగి పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షాబావ పరిస్థితులు ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.